అనంత్ అంబాజీపేట నివాసి మొట్టమొదటిసారి భాగ్యనగరానికి వచ్చాడు. భాగ్యనగరంలో చూడవలసినవి తన మిత్రుడు అచ్చిగాడి ద్వారా తెలుసుకున్నాడు. అన్ని విషయాలూ వివరంగా చెపుతూ, భాగ్యనగరంలో క్షవరం చేయించుకోవడం ఓ మహద్భాగ్యమనీ, అది మాత్రం మానొద్దనీ చెప్పి పంపాడు. అచ్చిగాడు పైగా క్షవరం అయిన తర్వాత కొట్టిన 'స్ప్రే' సువాసన సాయంకాలమైనా పోదనీ చెప్పాడు.



# డబుల్ ధమాకా

కథ

భమిడిపాటి సోమయాజి

హైదరాబాద్ వచ్చిన వెంటనే ఈ క్షవరం గురించి ప్రస్తావిస్తే బాగుండదని, ఓ పది రోజులు గడిచిన తర్వాత తన కోరిక గురించి తన అక్కయ్య చెవిన వేశాడు, అక్కయ్య బావ చెవిన వేసింది.

“అయితే, మీ వాడు హైదరాబాద్‌కి వచ్చింది క్షవరం నిమిత్తమన్నమాట” అంటూ, “ ఈ క్షుర కర్మ ఖర్చు నేను భరించాలా! అన్నాడు ఆనంద్.

“ఏమిటండీ! వాడు పుట్టినప్పట్నుంచీ, వాడి క్షవరం ఖర్చు మీరే భరిస్తూన్నట్లు మాట్లాడుతున్నారు! అసలు తిరిగి అంబాజీపేట వెళ్లిన తర్వాత, అక్కడి ప్రజానీకం, వాడి సొగసు చూచి, “అబ్బ! ఎంత బాగుందిరా నీ క్రాఫ్' అని మెచ్చుకుంటూన్నప్పుడు, మీ బావ మరది మెలికలు తిరిగిపోతూ, “మా బావగారు, ప్రేమతో, ముద్దుగా చేయించిన క్షవరం యిది” అని మురిసిపోతూ చెబుతే, ఆ ఘనత మీదే కదండీ!” అంది అనంతలక్ష్మి.

తన బావ మరది మెలికలు తిరిగిపోతున్నట్లు, కళ్ల ముందు కనిపించింది, ఆనంద్‌కి.

ఆ మర్నాడు, అనంత్‌ని దగ్గర్లో ఉన్న ఓ షాప్‌లో వదిలేశారు ఆనంద్. ఇంటికి వచ్చిన తర్వాత 'అసలు, అన్ని కర్మలకు క్షుర కర్మతో సహా, మనిషి నిమిత్త మాత్రుడు' అనుకున్నాడు.

“అదేమిటండీ! వాడి క్షవరం అవకుండానే వచ్చేశారు! అది అయ్యే వరకూ ఉండి, మీతో పాటు తీసుకురాకపోయారా!” అంది అనంత లక్ష్మి.

“మీ వాడేమైనా ఎల్‌కెజీ చదువుతున్నాడా! తీసుకురావడానికి! అయినా క్షవరం చేయించుకున్న వాడి తల తేలికపడి, బుర్ర చురుగ్గానే పని చేస్తుందిలే. వెళ్లేటప్పుడు చిల్లర దొరకలేదు! ఓ అయిదు వందల రూపాయల నోటు మీ వాడి చేతిలో పెట్టే వచ్చాన్లే”

“మరి ఈ మాట ముందే చెప్పొచ్చు కదా!”

క్షుర కర్మ నిమిత్తం ఆరోజు షాప్‌కి చాలా మందే వచ్చారు. అనంత్ అంబాజీపేట వాడని తెలుసుకున్న ఆ క్షుర కర్మ కర్త, అనంత్ తర్వాత

వచ్చిన వాళ్లకి ముందుగానే వాళ్లు వచ్చిన పని పూర్తి చేసి పంపించేస్తున్నాడు.

క్షుర కర్మ బేరాలు తగ్గి వాడి పాపాన్ని వాడే పోతాడు అనుకున్నాడు, అనంత్.

ఇంతలో, కర్త యొక్క సెల్‌ఫోన్ మోగింది.

దువ్వెన కత్తెర పడేసి, సెల్‌లో మాట్లాడడం మొదలెట్టాడు. మరి అవతలి వ్యక్తి ఏమన్నాడో తెలియదు కాని, ''మీరు తిన్నగా  కూర్చుకుండ గెడ్డం గీసేటప్పుడు, తల టీవీవైపు తిప్పుతే, మరి గెడ్డమూ తెగుతుంది, పీకా తెగుతుంది' అని సెల్ పక్కన పెట్టేశాడు.

''ఎవరిదైనా గెడ్డం తెగిందా!' అన్నాడు అనంత్.

''ఆ ఏం లేదండీ! పొద్దున్న నేను పని హడావిడిలో ఉన్నప్పుడు ఒకాయన వచ్చాడు. నాకు ఒక్క క్షణం తీరకలేదు. గెడ్డాల మీద గెడ్డాలు గీస్తూనే ఉన్నాను. గెడ్డాలకి సబ్బురాసే సుబ్బిగాడు ఈ రోజు పనికి రాలేదు! సబ్బు రాయడం నేనే! గెడ్డం గీయడం నేనే! అంటూ నారు పోయడం చెపుతున్న సమయంలో, ''యింతకీ అతని గెడ్డం తెగిందా లేదా! అది చెప్పవయ్యా బాబూ! అన్నాడు, యింకొక వ్యక్తి.

''రామాయణం అంతా విని రాముడికి సీత ఏమవుతుంది అన్నట్లు'' అసలు గెడ్డం తెగకపోతే, నేను యింత చెప్పనవసరం ఉండదుకదా'' అన్నాడు. చిద్విలాసంగా.

''పొద్దున్న తెగిన గెడ్డం గురించి యిప్పుడు ఫోన్ చెయ్యడం ఏమిటో!' అన్నాడు, 'వెయిట్ లిస్ట్'లోని యింకొకడు.

అదే కదా! గెడ్డం యింకా మండుతోందట

ఆయన      భార్య



యిక ఊదలేను అంటూ, ఊదడం మానేసిందట! ఆయన భార్య ఊదకపోతే నాదా బాధ్యత!

ఓ నలుగురు, "ఎంత మాత్రం నీ బాధ్యత కాదు! కానే కాదు! అని నినాదాలు చేశారు! అతని బాధ్య కాదంటే, వాళ్లకి క్షవరం ముందే చేస్తాడన్న ఆశతో.

కాకా పడితే మంచిదని, 'పది గెడ్డాలు ఆపకుండా గీసినప్పుడు, ఒక్క గెడ్డం కూడా తెగకుండా ఎలా వుంటుంది! అసలు మా అంబాజీపేటలో అయితే ప్రతీ అయిదు గెడ్డాలకి ఓ గెడ్డం తెగుతూనే ఉంటుంది! అన్నాడుఉ అనంత్.

'బాగా చెప్పారు! గెడ్డాలు స్వయంగా తీసుకోలేని వాళ్లూ, పెళ్ళాన్ని కంట్రల్లో పెట్టుకుని గెడ్డం తెగినపుడు ఊదించుకోలేని వాళ్లూ నాతో గొడవ పెట్టుకుంటే, వాళ్లకే నష్టం!' అన్నాడు క్షుర కర్త.

మొత్తం మీద అనంత్ వంతు వచ్చింది.

ఇతను అసలు ఎంత డబ్బు తెచ్చుకున్నాడో యిక్కడి రేట్లు తెలుసో లేదోనని 'ఎంత తెచ్చుకున్నారు చెప్పరేం సార్ అని అడిగి అయిదు వందలు అని, తెలుసుకుని "మరి చెప్పరేం సార్! ఈ విషయం రాగానే చెపుతే, మీ పని ముందే పట్టేసేవడ్ని కదు సార్! పన్లో పని గెడ్డం చేసేసి, 'స్ప్రే' కూడా కొట్టేస్తాను' వెదకపోయిన తీగ కాలికి తగిలినంత సంతోషించాదడు అనంత్. ఆ స్ప్రే కొట్టుడు గురించి విన.

మెడికల్ ఇన్సూరెన్స్ పాలసీ డబ్బు ఎంత తెలుసుకుని, ఆ డబ్బు సరిపోయే వరకూ వైద్యం చేస్తారన్న విషయం ముందే తెలిసిన అనంత్‌కి, తెచ్చుకున్న డబ్బుకి సరిపడా క్షవరం చేస్తారన్న విషయం యిప్డే తెలిసింది!

బావగారు యిచ్చిన డబ్బుతో గెడ్డం కూడా గీయించుకుని, యింటికి వెళితే బావ ఆయన గెడ్డం కింద చెయిపెట్టుకుని బాధ పడతాడేమోనని బాధ పడ్డాడు. షాపులో చెప్పినట్లు విని గెడ్డం కూడా చేయించుకోకపోతే, క్రాఫ్ చేసేటప్పుడు, జుట్టు యిష్టం వచ్చినట్లు తగ్గించేస్తాడేమోనన్న భయంతో క్షుర కుర్త చెప్పినట్లు విని బుద్ధిగా గెడ్డం కూడా గీయించుకున్నాడు.

అన్నీ పూర్తయి, మహాదానందంతో విజిల్ వేసుకుంటూ యిల్లు జేరాడు అనంత్.

'ఈ విజిల్ వీడిదే' అయి వుంటుందని తలచిన బావగారి ఊహ తప్పుపోలేదు.

నున్నగా గెడ్డం గీయించుకున్న బావ మరది గెడ్డం చూసిన ఆనంద్‌కి, 'నున్న గోరింక' జ్ఞాపకం వచ్చింది. మొత్తం ఖర్చు ఊహించుకుని హతాళుడైపోయాడు. కొంచెం తమాయించుకుని, 'వెళ్ళి స్నానం చేసి, క్రాఫ్ దువ్వుకుని రా! మీ అక్కయ్య సంతోషిస్తుంది! అన్నాడు.

బావమరది స్నానానికి వెళ్ళగానే భార్యని పిలిచి 'ఫ్రీగా వస్తే ఫినాయిల్ తాగే రకం' మీ వాళ్లు చిల్లర లేదని అయిదు వందల నోటిస్తే గెడ్డం ఎక్కువగా పెరగకపోయినా అది కూడా గీయించుకున్నాడు. అసలు మీవాడు హైదరాబాద్ ఎందుకు వచ్చాడో తెలీటం లేదు. ఎప్పుడు వెళతాడో అసలు వెళతాడో, లేదో కూడా తెలీటం లేదు. రెండు నెలల క్రితం, మీ అక్కయ్య, బావా వచ్చి ఓ నెల తిష్టవేషి, కావలసినవన్నీ చేయించుకుని తినిపోయారు. కూరగాయల ధరలు చూస్తే మండిపోతున్నాయ్. ముఖ్యంగా టమాటా ధర టైఫాయిడ్ జ్వరంలా ఓసారి హెచ్చుతోంది, ఓసారి తగ్గుతోంది. రెండు నెలలబటి కేజీ ఇరవై అయిదుకి తగ్గడం లేదు. టమాటా లేకుండా మీ వాళ్లు ముద్ద ముట్టరు! మళ్లీ మీ తమ్ముడి జుట్టు పెరిగిపోతుందేమో ఓ రెండ్రోజుల్లో సాగనంపు' అని మండి పడ్డాడు.

మీరు పేరుకి మాత్రమే 'ఆనంద్', మీరు సంతోషంగా ఉండడం, నేనెప్పుడు చూడలేదు! అయినా వచ్చే జన్మలో కూడా మీరే నాకు భర్తగా రావాలనుకుంటున్నాను. పెళ్లి తంతులో మా తమ్ముడు మీ గెడ్డం మీద బెల్లం పెట్టి ఎంత సుతిమెత్తగా కొట్టాడో మీకు జ్ఞాపకం లేదనుకుంటాను. అసలు మనుషులు చేసిన మేలు ఎందుకు మరచిపోతారో నాకు తెలీయడం లేదు, అంది అనంతలక్ష్మి.

వచ్చే జన్మలో కూడా నీకు భర్తగా రమ్మంటే వస్తాగాని, మీ తమ్ముడికి క్షవరం మాత్రం నేను చేయించలేదు.

'అస్మమానూ క్షవరం క్షవరం అంటారేమిటి? పెళ్లైన కొత్తలో మీరు మా ఊరు వచ్చినప్పుడల్లా, మీకు క్షవరం చేయించి పంపేవారు మా నాన్నగారు'

'మీ నాన్న ఏదో పెద్ద ఘన కార్యం చేసినట్లు మాట్లాడుతున్నావ్! ఆ రోజుల్లో ఎక్కువగా జుట్టు పెంచుకోవడం ఫ్యాషన్! మీ నాన్నకి బట్టతల అవడం వలన, నా జుట్టు చూడలేక, అసూయతోనే చిక్కినప్పుడల్లా నాకు క్షవరం చేయించేవాడు'

'అసూయ వలన కాదండీ! రెండు లక్షలిచ్చి ఓ తలమాసిన వాడికి పిల్లనిచ్చాడని ఊళ్ళో అందరూ డెప్పుతారని క్షవరం చేయించేవాడు'

ఇంతలో అనంత్ స్నానం చేసి వచ్చాడు. 'ఏమిటో! బావగారు చాలా చికాగ్గా ఉన్నాడు. మీ జుట్టు కూడా కొంత తగ్గించుకుంటే తల తేలికపడి ఛికాకు తగ్గి హాయిగా ఉంటుంది. అయినా మీ చేత చాలా డబ్బు ఖర్చు చేయించినట్లు ఉన్నాను. ఏదైనా డబ్బు యిబ్బందిగా ఉంటే వెళ్ళేటప్పుడు నాకు బట్టలు పెట్టడం మానెయ్యండి!

వీడు చాలా గడసరి అయిపోయాడు! ఇప్పుడు అయిన క్షవరం చాలక, మళ్లీ వీడికి కొత్త బట ఖర్చొకటి! అసలు బట్టలు పెడతావని ఎవరన్నారు అని ఆనంద్ అనుకుంటూన్న సమయంలో, 'అదేమిట్రా నాయనా! ఈసారి నీకు సఫారీ సూట్ ఖాయం! అంది, అనంతలక్ష్మి.

'పాహిరామప్రభో! పాహిరామ ప్రభో! అని పాడుకుంటూ, ఆఫీస్‌కి వెళ్లిపోయాడు ఆనంద్.

బావగారు ఆఫీస్‌కి వెళ్లగానే, అదేమిటే అక్కయ్యా! నాకు కలిగిన క్షవరానుభూతి భగ్నం చేస్తూ బావగారు మొహం అలా

నున్నగా గెడ్డం గీయించుకున్న బావ మరది గెడ్డం చూసిన ఆనంద్‌కి, 'నున్న గోరింక' జ్ఞాపకం వచ్చింది. మొత్తం ఖర్చు ఊహించుకుని హతాళుడైపోయాడు. కొంచెం తమాయించుకుని, 'వెళ్ళి స్నానం చేసి, క్రాఫ్ దువ్వుకుని రా! మీ అక్కయ్య సంతోషిస్తుంది! అన్నాడు. బావమరది స్నానానికి వెళ్ళగానే భార్యని పిలిచి 'ఫ్రీగా వస్తే ఫినాయిల్ తాగే రకం' మీ వాళ్లు చిల్లర లేదని అయిదు వందల నోటిస్తే గెడ్డం ఎక్కువగా పెరగకపోయినా అది కూడా గీయించుకున్నాడు.



పెట్టారు అన్నాడు అనంత్.

'అదేం లేదురా! ఆయన మొహంలే! నువ్వేమీ పట్టించుకోకు. నా పెళ్లి కట్నం నిమిత్తం నాన్నకి అయిన క్షవరంలో, నీ క్షవర నిమిత్తం బావగారికైన క్షవరమెంత!

సాయంకాలం యింటికి వస్తూనే, ఆనంద్ తన భార్యని లోపలికి పిలిచి, అంబాజీపేటకి రిజర్వ్ చేయించిన బస్ టికెట్, ఓ సఫారీ సూట్ చేతిలో పెట్టి, 'మళ్లీ మీవాడి జుట్టు పెరిగిపోతుందేమోనని భయంగా ఉంది! ఎల్లుండి వాడి ప్రయాణం సాగనంపెయ్! అన్నాడు.

ఇక బాగుండదని, క్రాఫ్‌నీట్‌గా దువ్వుకుని అంబాజీపేట బసెక్కేశాడు అనంత్.

అనంత్ అంబాజీపేట వెళ్ళిన వెంటనే, అచ్చిగాడు వచ్చి ఆ క్రాప్ చూసి మురిసిపోయాడు.

'ఇప్పుడు నువ్ చాలా బాగున్నావురా! నీ క్రాఫ్ చూస్తే, ఏ పిల్లయినా 'మావా' అని పిలుస్తుంది నిన్ను అన్నాడు అసూయలేని అచ్చిగాడు.

సాయంకాలం యింటికి వస్తూనే, ఆనంద్ తన భార్యని లోపలికి పిలిచి, అంబాజీపేటకి రిజర్వ్ చేయించిన బస్ టికెట్, ఓ సఫారీ సూట్ చేతిలో పెట్టి, 'మళ్లీ మీవాడి జుట్టు పెరిగిపోతుందేమోనని భయంగా ఉంది! ఎల్లుండి వాడి ప్రయాణం సాగనంపెయ్! అన్నాడు. ఇక బాగుండదని, క్రాఫ్‌నీట్‌గా దువ్వుకుని అంబాజీపేట బసెక్కేశాడు అనంత్.

ఇది మా బావ క్షవరం రా! అన్నాడు అనంత్.


'అయితే మీ బావకి యీ పని కూడా వచ్చా!'

'ఛీ! ఛీ! బావ చేసిన క్షవరం కాదురా ఆయన ఖర్చుతో చేయించిన క్షవరం!'

'అయితే, నీకూ మీ బావకే క్షవరం అయిందన్నమాట! డబల్ ధమాకా క్షవరం అంటే యిదేరా!' అన్నాడు అచ్చిగాడు.

●

# బాబా ప్రసాదం



మనదేశంలో మహాపురుషులు, వారి శక్తులకు కొదవలేదు. అలాంటి ఒక మహానుభావుడే బిర్యానీ బాబా! తన భక్తులకు మేకమాంసంతో వండిన బిర్యానీని ప్రసాదంగా పంచుతాడు. ఆయన పూర్తి పేరు బాబా ఖ్వాజా అహ్మద్ ఝుగడూ శాహ్ ఫైజాబాదీ! ఎలాంటి రోగాలను అయినా నయం చేసే వాడాయన. కలకత్తా పరిసరప్రాంతాల్లో ఈ బిర్యానీ బాబాని గూర్చి తెలియని వారుండరు.

ఈ బాబా (రుబివుల్ ఔవ్వల్) 14వ తారీకున ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ జిల్లాలో పుట్టాడు. బాల్యంలోనే తల్లిదండ్రీ చనిపోతే, పేదరికంలో ఆ పిల్లాడు బడిలో చేరలేదు. పశ్చిమ బెంగాల్‌లో ఉత్తర 24 పరగణా జిల్లాలో డమ్ డమ్ సమీపంలో నారాయణపూర్ ఖైరవాలీలో ఒక మర్రి చెట్టుకింద నివసించసాగాడు. మేకలను కాస్తూ పొట్టనింపుకునే ఈ బాలుడు ఫైజాబాద్‌లోని మొగల్ కాలపు కోటలోకి మేకలను తోలుకెళ్లేవాడు. ఆ కోటలో ఒక పెద్ద వేపచెట్టు కిందున్న మట్టి దిబ్బపై పడుకునేవాడు. ఒక రోజు అతని కళ్లముందు మిరుమిట్లు గొల్పే దివ్యకాంతి పరచుకుంది. సరయూనదీ తటంపై ఉన్న ఆ పాతకోటలో మట్టి దిబ్బకింద బాబా దౌలత్ శాహ్, బాబా నియామత్‌శాహ్, బాబా పహల్వాన్ శాహ్ సమాధులున్నాయి. వారితో అతను మాట్లాడేవాడు. రామాయణ, మహాభారతాలపై వ్యాఖ్యాలు చేసేవాడు. చదువు సంధ్యల్లేని వ్యక్తి ఎలా చేస్తాడో అందరికీ ఆశ్చర్యమే. ఆయన గురించి భక్తులు కొందరు చెప్పిన విషయాలివి ఆయన తన 9వ ఏట కలకత్తావచ్చి రెడ్ లైట్ ఏరియా సోనాగాఛీలో వేశ్యల బట్టలను ఉతికేవాడట. అక్కడ వారి ఇంట్లో చిన్నా చితకా పనులు చేసేవాడట. తన పదహారవ ఏట రాజాబజార్‌లో ఉంటూ మేక మాంసం దుకాణం నడిపేవాడు. కసాయి పనిచేసే వాడు. ఆ తర్వాత డమ్ డమ్ ఎర్‌పోర్ట్ దగ్గర తన షాపుని నడిపాడు. ఎర్‌పోర్ట్ కాంటీన్‌కి మాంసాన్ని సప్లైచేసేవాడు. రకీబన్‌బీబీ అతని భార్య. ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు.

ఒకసారి దివ్యకాంతి పుంజంలో ఆ ముగ్గురు బాబాల మొహాలు, వారి పెద్దపెద్ద గడ్డాలు మీసాలతో కనపడ్డాయి. బాల్యంలో తాను తిరిగిన ఆ పాడుబడ్డ కోట, వేపచెట్టు కళ్లముందు కదిలాయి. అతని 50వ ఏట ఈ దివ్యసాక్షాత్కారం పొందాడు. అజ్మీర్ ఖ్వాజాబాబా మొయినుద్దీన్ చిస్తీ మొదలైన వారంతా అతనికి దర్శనమిచ్చి నీవు ఖైర్‌వాలీ, నారాయణపూర్ వెళ్లి ఖ్వాజాదర్బార్ నడుపు అని ఆదేశించారు. ఎంతోమంది దీర్ఘ రోగాలను పోగొట్టాడు. 26 ఫిబ్రవరి మంగళవారం 2008లో ఈయన అల్లాలో లీనం అయ్యాడు.

- బి.హెచ్. భాస్కరరావు